GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 16-3-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# మునుగోడు నియోజకవర్గ ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రధాన ధ్యేయం

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- ఉచిత కంటి వైద్య శిబిరంలో మినీ మొబైల్ హాస్పిటల్ వినియోగం
- మునుగోడులో 13వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం
- మినీ మొబైల్ ఆస్పత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే



**మునుగోడు క్రైమ్ మిర్రర్:**

మునుగోడు నియోజకవర్గ ప్రజల ఆరోగ్యమే ప్రధాన ధ్యేయం అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.. మునుగోడు నియోజకవర్గంలో నివసించే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. తన ప్రాంత ప్రజల ఆరోగ్యాలు బాగుండాలని దేశంలోనే మొట్టమొదటి అత్యాధునిక సాంకేతిక గలిగిన మినీ మొబైల్ ఆసుపత్రిని వినియోగిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు.. మినీ మొబైల్ ఆస్పత్రిలో సిబిపి ఈసీజీ డిజిటల్ ఎక్సరే లాంటి సౌకర్యాలు ఉన్నాయి...



ఇప్పటివరకు 12 ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 9034 మందికి కంటి పరీక్షలు జరిపి 1970 మందికి సక్సెస్ఫుల్గా కంటి పరీక్షలు చేయించారు. 13వ విడత కంటి వైద్య శిబిరంలో మినీ మొబైల్ ఆస్పత్రినీ ఉపయోగించి ప్రజలకు అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు.

## మాజి కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి 10 ఏళ్ల సేవలకు ఘన సన్మానం

- మ్యాక్ సొసైటీలో కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి 10 ఏళ్ల సేవలకు సన్మానం
- కాలనీ అభివృద్ధికి చేసిన సేవలకు నివాసితుల అభినందనలు
- కమ్యూనిటీ హాల్, కాంపౌండ్ వాల్, గణేష్ స్టేజ్ నిర్మాణం
- ఎల్ఈడి లైట్లు, సెంట్రల్ మీడియన్, మంజీరా వాటర్ లైన్ ఏర్పాటు
- హరితహారం కార్యక్రమంలో భాగంగా చెట్ల నాటిన కార్పొరేటర్
- 32 మందికి ఆసరా పెన్షన్లు మంజూరు చేయడంలో సహాయం
- 15 లక్షలతో బతుకమ్మ కుంట నిర్మాణ పనులు కొనసాగింపు

3లో

## కాంగ్రెస్‌కు బిగ్ షాక్ బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

- హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పించిన నాయకులు
- క్యాసారం గ్రామం నుంచి సుమారు 30 మంది బీఆర్ఎస్‌లో చేరిక
- ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం : హరీష్ రావు
- బీఆర్ఎస్ అభివృద్ధి పనులపై విశ్వాసంతో చేరికలు : ఆదర్శ్ రెడ్డి
- హరీష్ రావు నాయకత్వంలో పటాన్‌చెరు అభివృద్ధి : శ్రీకాంత్ గౌడ్
- కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ యువ నాయకులు

2లో

# కాంగ్రెస్‌కు బిగ్ షాక్ బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 15:** పటాన్‌చెరు నియోజకవర్గంలోని క్యాసారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు భారీ ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సమక్షంలో వారికి పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ప్రజలకు మరియు కార్యకర్తలకు అండగా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసిన పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై విశ్వాసంతోనే కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని చెప్పారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా నిలుస్తుందని తెలిపారు. మాజీ జెడ్పీటీసీ గడిల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ చేసిన సేవలు ప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్నాయని



అన్నారు. హరీష్ రావు నాయకత్వంలో పటాన్‌చెరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని, పార్టీలో చేరిన నాయకులు ప్రజల సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మల్లేశ్ గౌడ్, ధనుంజయ్ గౌడ్, అరవింద్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, కార్తిక్ యాదవ్ తదితరులు తమ అనుచరులతో కలిసి సుమారు 30 మంది సభ్యులతో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ పార్టీ నాయకులు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు

**ప్రజా సేవలో ముందుండే నాయకుడు నామ: ఎమ్మెల్సీ తాత మధు**

**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు**



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను ఆదివారం నాడు ఖమ్మం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తాత మధుసూదన్ కేక్ కట్ చేసి నామకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తాత మధు మాట్లాడుతూ నామ నాగేశ్వరరావుకు జిల్లా పార్టీ తరఫున హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. గత మూడు దశాబ్దాలుగా ప్రజా సేవలో నామ చేసిన కృషిని కొనియాడారు. ప్రజా జీవితంలో మరింత సేవ చేస్తూ, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం, కేటీఆర్ నాయకత్వంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నామ జన్మదిన వేడుకలు శనివారం అర్ధరాత్రి నుంచే ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాత్రి 12 గంటలు దాటగానే కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తూ నామకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలు ప్రాంతాల్లో యువకులు భారీ కేక్‌లను కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరిపారు. అలాగే ఆదివారం ఉదయం నుంచే పలు దేవాలయాల్లో నామ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. అనంతరం నామ క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ, పగడాల నరేందర్, మాజీ సర్పంచ్ మెంటెం రామారావు ఆధ్వర్యంలో ఖమ్మం జీవన్ సంధ్య వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని ఖమ్మం, సత్తుపల్లి, పాలేరు, వైరా, మధిర, కొత్తగూడెం, అశ్వారావుపేట తదితర నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణాలు, మండలాలు, గ్రామాల్లో కేక్ కటింగ్ కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో పండ్లు, ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. అనాథ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. పేదలకు భోజనం అందించేందుకు పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వైరా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నామ పుట్టిన రోజు సందర్భంగా ఇఫ్తార్ విందు కూడా ఏర్పాటు చేశారు. నామ నాగేశ్వరరావు రాజకీయాల్లోకి రాకముందు నుంచే ప్రజా సేవలో ముందుండే వ్యక్తి అని అభిమానులు తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా పలువురు నాయకులు స్మరించుకున్నారు. రాజకీయంగా మాత్రమే కాకుండా సామాజిక సేవలో కూడా నామ ముందుండి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన నాయకుడిగా నామ నాగేశ్వరరావు పేరు నిలిచిపోయిందని అభిమానులు అన్నారు. నామ నాగేశ్వరరావు ఆయురారోగ్యాలతో మరింత కాలం ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ అభిమానులు, శ్రేయోభిలాషులు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ఖమ్మం నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, భాషాబోయిన వీరన్న, కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, తోట రామారావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, భాషాబోయిన వీరన్న, కనగాల వెంకట్రావు, నాయకులు బోజెడ్ల రాంమోహన్, పెనుగొండ ఏడుకొండలు, తన్నీరు రవి, ముత్యాల వెంకటఅప్పారావు, కోటి అనంతరాములు, బంకా మల్లయ్య, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, మందడపు వెంకటేశ్వరరావు, కోడె బాబు, కనగాల వెంకటేశ్వర్లు, నామ వెంకన్న, కొత్తపల్లి నాగార్జున, కోటేష్, బలుసు మురళి కృష్ణ, మహమ్మద్ రఫీ, మహిళా నాయకురాలు చిత్తారు ఇందుమతి, ఎమ్మెల్సీ తాత మధు పీఏ సుమంత్, మాజీ ఎంపీ నామ వ్యక్తిగత కార్యదర్శి గోపాళం నాగరాజు, యువ నాయకులు పాల్వంచ రాజేష్, తాళ్లూరి హరీష్ బాబు, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, పగడాల రవి, షారుఖ్, మునిగంటి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు

# నేడు మాజీ సర్పంచుల చలో అసెంబ్లీ



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** గ్రామపంచాయతీల్లో తమ పదవీకాలంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచులు నేడు చలో అసెంబ్లీ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్టు మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు చూడి లింగారెడ్డి తెలిపారు. ఆదివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ తమ పదవీకాలంలో గ్రామాభివృద్ధి పనులు చేపట్టేందుకు సొంతంగా అప్పులు తీసుకుని పనులు పూర్తి చేశామని తెలిపారు. అయితే పనులు పూర్తయ్యి చాలా కాలం అయినప్పటికీ బిల్లులు ఇప్పటికీ విడుదల చేయకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దఅప్పులపై వడ్డీలు పెరుగుతున్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులను చెల్లించాలని వారు కోరారు. బిల్లులు విడుదల చేయకపోతే తమ ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. చలో అసెంబ్లీ కార్యక్రమానికి మాజీ సర్పంచులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# అనాథ పిల్లలకు అండగా డాక్టర్ ఎస్ఎన్ఆర్ నోబుల్ చారిటీస్.

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** అనకాపల్లికి చెందిన డాక్టర్ ఎస్ఎన్ఆర్ నోబుల్ చారిటీస్ ఆధ్వర్యంలో ఆదివారం కేపీహెచ్‌బీ కాలనీలోని అనాథ శరణాలయాల్లో నిత్యావసర సరుకులు, తినుబండారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి శరకడం నూకరాజు, సెక్రటరీ జయలక్ష్మి పాల్గొని విద్యార్థులు, చిన్నారులకు కావాల్సిన వస్తువులను అందజేశారు. ఏఎంఏఎల్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్, రసాయన శాస్త్ర పుస్తక రచయిత శరకడం నూకరాజు విద్యార్థులకు భవిష్యత్తు ప్రణాళికలపై దిశానిర్దేశం చేశారు. పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో చీర్స్ ఫౌండేషన్ ప్రతినిధి అశోక్, ఆంగ్ల ఉపాధ్యాయురాలు హేమలత పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన పటేల్ సర్పంచ్ శాంతి భాయ్ తులసిరాం



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని పటేల్ చెరువు తండా గ్రామ సర్పంచ్ శాంతి బాయ్ తులసిరాం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రాంమోహన్ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలోని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అందుకే నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని వారు సూచించారు. పార్టీని నమ్ముకుని కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే నిధులు ఇచ్చి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పిఎస్ ఆంజనేయులు, ముజాహిద్పూర్ గ్రామ సర్పంచ్ దేశ్ముఖ్ చంద్రభూపాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవి నాయక్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

- సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు వై విక్రమ్...
- సిపిఐ(ఎం) హవేలి కమిటీ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ...



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో) :** ముస్లింలు అత్యంత పవిత్రంగా అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ రంజాన్ అలాంటి పండుగ మతసామరస్యాన్ని పెంపొందించే విధంగా జరుపుకోవటం ఆనవాయితీ అని ప్రత్యేకించి ఖమ్మంలో హిందూ ముస్లిం క్రైస్తవ అనే భేదాలు లేకుండా అన్ని పండుగలను ప్రజలందరూ ఐకమత్యతో జరుపుకుంటారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు వైవిక్రం అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రత్యేకించి వామపక్ష పార్టీలు మరియు లౌకిక పార్టీలు బలంగా ఉండటం వల్ల ఈ మతసామరస్యం సాధ్యపడుతుందని,ఇక్కడ మతోన్మాదులకు స్థానం ఉండదని ఆయన అన్నారు. మతం పేరుతో ప్రజలను విభజించి అల్లర్లు సృష్టించే కొద్ది మంది మతోన్మాదులుకి ఇక్కడ స్థానం ఉండదని అన్నారు. ఖమ్మం నగరంలో ఉన్న ఖానాపురం హవేలీ పరిధిలో ఏడో డివిజన్ టేకులపల్లి కేసీఆర్ డబల్ బెడ్రూమ్స్ వద్ద ఉన్న ముస్లిం సోదరీ సోదరీమణులకు సిపిఎం హవేలీ కమిటీ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా సరుకులు పంపిణీ చేయడం శుభపరిణామం అని అన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఖానాపురం హవేలీ కమిటీ కార్యదర్శి దొంగల తిరుపతిరావును ఆయన అభినందించారు. సిపిఎం పార్టీ ఎల్లప్పుడు పేదల పక్షాన వారి సమస్యలపై పోరాడుతుంద ని అన్నారు. ఈ కార్యక్రమంలో హవేలీ మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు మాట్లాడుతూ అంటేనే త్యాగానికి దానధర్మాలకి పెట్టింది పేరు అని ఆయన కొనియాడారు. ముస్లింలు ఐక మత్యత తో పవిత్రమైన ఈ రంజాన్ పర్వదినాన్ని సుఖసంతోషాలతో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా 200 కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆవాజ్ జిల్లా నాయకులు ఎంఎ జబ్బర్,ఎస్ కే మీరా సాహెబ్,దొంగల తిరుపతిరావు,పిన్నింటి రమ్య,ఎస్కే నాగుల్ మీరా, గాలి వెంకటాద్రి,జట్ల ఆనందరావు,దంతాల నరసింహారావు,గొర్రెముచ్చు నాగేశ్వరరావు,కుర్రి వెంకటస్వామి,తాళ్లపూడి మంగమ్మ, వేదగిరి మురహరి, మాచర్ల గోపాల్,చిలకల వెంకటేశ్వర్లు,ఎస్కే జాఫర్ మియా,పిన్నింటి శ్రీనివాసరావు,చిలకల సునీత,ఎండి మునీర్, ఎండి అన్వర్,ఎండి తాహెర్, ఖలీల్, ఇబ్రహీం,ఇంటిమాధవి,ఎస్కే చాందిని,ఎస్కే షాహిన్, గొర్రె ముచ్చు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజి కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి 10 ఏళ్ల సేవలకు ఘన సన్మానం

- మ్యాక్ సొసైటీలో కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి 10 ఏళ్ల సేవలకు సన్మానం
- కాలనీ అభివృద్ధికి చేసిన సేవలకు నివాసితుల అభినందనలు
- కమ్యూనిటీ హాల్, కాంపౌండ్ వాల్, గణేష్ స్టేజ్ నిర్మాణం
- ఎల్ఈడి లైట్లు, సెంట్రల్ మీడియన్, మంజీరా వాటర్ లైన్ ఏర్పాటు
- హరితహారం కార్యక్రమంలో భాగంగా చెట్ల నాటిన కార్పొరేటర్
- 32 మందికి ఆసరా పెన్షన్లు మంజూరు చేయడంలో సహాయం
- 15 లక్షలతో బతుకమ్మ కుంట నిర్మాణ పనులు కొనసాగింపు



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 15:** పటాన్‌చెరు నియోజకవర్గం భారతినగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీ కాలనీలో మాజి కార్పొరేటర్ వి. సింధు ఆదర్శ్ రెడ్డి కార్పొరేటర్‌గా 10 సంవత్సరాల సేవలు పూర్తి చేసుకున్న సందర్భంగా మ్యాక్ సొసైటీ నివాసితుల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికి కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి చేసిన సేవలను నివాసితులు అభినందించారు. గత రెండు పదవీకాలాల్లో కాలనీ అభివృద్ధి కోసం చేపట్టిన పలు పనులను వారు గుర్తు చేశారు. ముఖ్యంగా ఎమ్మెల్సి నిధులు మరియు సొసైటీ నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, దేవాలయం మరియు కమ్యూనిటీ హాల్‌కు కాంపౌండ్ వాల్ నిర్మాణం, కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి స్వంత నిధులతో గణేష్ స్టేజ్ నిర్మాణం, పార్క్ రినోవేషన్, కొత్త ఎల్ ఈ డి లైట్ల ఏర్పాటు, సెంట్రల్ మీడియన్ నిర్మాణం, ప్రత్యేక మంజీరా వాటర్ లైన్ ఏర్పాటు, కాలనీలో బెంచీల ఏర్పాటు వంటి పలు అభివృద్ధి పనులు చేశారు. అదేవిధంగా కాలనీలో ఔట్‌లెట్ డ్రైనేజ్ లైన్ పనులు చేపట్టడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా హరితహారం కార్యక్రమంలో చెట్ల నాటే కార్యక్రమం నిర్వహించారు. అలాగే మ్యాక్ సొసైటీలో 32 మందికి ఆసరా పెన్షన్లు మంజూరు అయ్యేలా సహాయం చేసినట్లు నివాసితులు తెలిపారు. ప్రస్తుతం సుమారు ₹15 లక్షల వ్యయంతో బతుకమ్మ కుంట నిర్మాణం, గణేష్ స్టేజ్ మరియు కమ్యూనిటీ హాల్ మధ్య బేస్‌మెంట్ విభజన పనులు, ప్లంబింగ్ పనులు, ఫుడ్ సెక్షన్ స్టేజ్ నిర్మాణం కొనసాగుతున్నాయి. అలాగే కాలనీ యువత కోసం ఓపెన్ జిమ్ మరియు బ్యాడ్మింటన్ కోర్ట్ కూడా మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో మ్యాక్ సొసైటీ జనరల్ సెక్రటరీ నందగోపాల్, డైరెక్టర్ సుబ్రమణ్యం, మాజీ డైరెక్టర్లు, మ్యాక్ సొసైటీ యువత మరియు మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజి కార్పొరేటర్ వి. సింధు ఆదర్శ్ రెడ్డి గారు కాలనీ అభివృద్ధికి చేసిన సేవలను నివాసితులు కొనియాడి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# ‘ఓం గణేష్‌నగర్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక‘

- ‘నూతన అధ్యక్షుడిగా వెంకటేష్ యాదవ్‘



**తుర్కయంజాల్, మార్చి 15:** జీహెచ్ ఎంసీ ఆదిభట్ల సర్కిల్ రాగన్నగూడలోని ఓం గణేష్‌నగర్ కాలనీ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా వెంకటేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా పాండు, వెంకటరెడ్డి, జనరల్ సెక్రటరీగా శేషం రాజు, ట్రెజరర్‌గా ధన్ పాల్ రెడ్డి ఏగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం కృషి చేస్తామన్నారు. మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా నూతన కమిటీ పనిచేస్తుందన్నారు.

# వనస్థలిపురం నూతన ఇన్స్పెక్టర్ గా ఎస్. రవిబాబు



**ఎల్బీనగర్ మార్చ్ 15 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనస్థలిపురం ఇన్స్పెక్టర్ గా ఎస్ రవిబాబు ఈరోజు వనస్థలిపురం స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించారు. రవిబాబు మొదటిగా హైదరాబాద్ కమిషనరేట్ లో సబ్ ఇన్స్పెక్టర్ గా మరియు రాచకొండ కమిషనరేట్ లో ఇన్స్పెక్టర్ గా పని చేశారు. ఇంతకుముందు ఇన్స్పెక్టర్ గా ఉన్న తోట మహేష్ గౌడ్ హైదరాబాద్ కమిషనరేట్ కు ట్రాన్స్ఫర్ అయినారు.

# కుటుంబ కలహాలతో యువకుడి అదృశ్యం.. గోదావరిలో శవమై తేలిన వైనం..!



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** కుటుంబంలో తలెత్తిన చిన్నపాటి మనస్పర్థలు ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్నాయి. ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిన ఓ యువకుడు నదిలో శవమై కనిపించిన విషాద ఘటన కోటిలింగాల వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గొల్లపల్లి మండలం చిల్వకోడూరు గ్రామానికి చెందిన కాంపల్లి రాము (26) కు తన కుటుంబ సభ్యులతో ఇంట్లో మనస్పర్థలు తలెత్తాయి. దీంతో మనస్తాపానికి గురైన రాము, 13వ తేదీ ఇంట్లో నుండి వెళ్లిపోయాడు కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. కాగా, ఆదివారం ఉదయం కోటిలింగాల వద్ద గోదావరి నదిలో ఓ గుర్తు తెలియని మృతదేహం తేలియాడుతూ స్థానికులకు కనిపించింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీశారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, అది తప్పిపోయిన కాంపల్లి రాము మృతదేహంగా నిర్ధారించారు. మృతుడి తమ్ముడు కాంపల్లి లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు గొల్లపల్లి ఎస్ఐ ఎం. సాగర్ రెడ్డి తెలిపారు. కుటుంబ కలహాల కారణంగా మనస్తాపం చెంది గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడా లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అన్న కోణంలో పోలీసుల విచారణ కొనసాగుతోంది. చేతికొచ్చిన కొడుకు విగతజీవిగా మారడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది.

# వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సుంకిరెడ్డి



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** తెలంగాణ రాష్ట్రం నుండి రాజ్యసభ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు వేం నరేందర్ రెడ్డిని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీ ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆదివారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యునిగా ఎన్నిక కావడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని, పార్లమెంట్‌లో తెలంగాణ ప్రజల సమస్యలను బలంగా వినిపిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అలాగే కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను వారి దృష్టికి తీసుకువెళ్లి, నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు చెప్పారు.

## తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడు మహేష్ కుమార్ ను సన్మానించిన ఎల్.ఎన్.రెడ్డి



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్) :**తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడిగా న్యాయవాది మహేష్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి పలువురు ఆమనగల్ బార్ కౌన్సిల్ సభ్యులతో మహేష్ కుమార్ ను ఆదివారం హైదరాబాద్ ఆయన నివాసంలో కలిసి శాలువాలు, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. న్యాయవాదుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, న్యాయ వృత్తి అభివృద్ధి కోసం మహేష్ కుమార్ కృషి వెలకట్టలేనిదని అన్నారు. న్యాయ వృత్తిలో ఆయనకు ఉన్న అనుభవం, సేవా దృక్పథం వల్లే ఈ పదవికి ఎన్నికయ్యారని అన్నారు. న్యాయవాదుల సమస్యలను పరిష్కరించడానికి, వారి సంక్షేమం కోసం కృషి చేస్తానని మహేష్ కుమార్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ బార్ కౌన్సిల్ సభ్యులు మిర్యాణం సంతోష్, కారుకొండ మహేశ్వర్, గునవరం శివశంకర్,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు రంజాన్ తోఫా కిట్లు పంపిణీ

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :మర్చి 15:** ముస్లింల పవిత్ర పండగ రంజాన్ ను పురస్కరించుకుని 37వ డివిజన్ మరియు 38వ డివిజన్ లలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఆలియా షౌకత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యువనాయకులు తుమ్మల యుగంధర్ పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని, అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరారు. ఈ పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకుని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయం అన్నారు. రంజాన్ మత సామరస్యానికి ప్రతీక, మత సామరస్య భావం పెంపొంది ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ముఖ్తార్ షేక్, టెలికం డైరెక్టర్ ఇమామ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముక్రమ్, గఫ్ఫార్ పాషా, సలీమ్ అహ్మద్, గౌస్, ఆఫ్సర్, సాహెరా, సమద్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## జ్ఞాన సముపార్జన కోసమే భీమ్ దీక్షలు: కౌన్సిలర్ మబ్బు రామరాజు

**అక్షరమే ఆయుధం కావాలి..బహుజన జాతి ఆత్మగౌరవం బావుటా ఎగుర వేయాలి**

**సీనియర్ స్వేరో దుబ్బ నాగేష్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** జ్ఞాన సముపార్జన లక్ష్యంగా చేపడతారని కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్ మబ్బు రామరాజు పేర్కొన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి లో జరిగే స్వేరో భీమ్ దీక్ష ప్రారంభోత్సవానికి కల్వకుర్తి నుండి స్వేరొ నాయకులు తరలి వెళ్లారు. కౌన్సిలర్ రామరాజు పేరు నాయకులకు జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ స్వేరో దుబ్బ నాగేష్ తో కలిసి రామరాజు మాట్లాడుతూ బహుజన జాతి బిడ్డలు ఆత్మ గౌరవ బావుటా ఎగరవేయాలని అన్నారు. అక్షరమే ఆయుధంగా ఆకాశమే హద్దుగా వేరోలు తీసుకు వెళ్లాలని వారు సూచించారు. అక్షరం ఆర్థికం ఆరోగ్యానికి దూరంగా ఉన్న బహుజన జాతి బిడ్డలకోసం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిరంతరం బుక్ చేస్తున్నారని మబ్బు రామరాజు ఆన్నారు. మహనీయుల ఆశయ సాధనకు భీమ్ దీక్ష: దుబ్బ నాగేష్ మార్చ్ 15 నుండి ఏప్రిల్ 14 వరకు నెల రోజులపాటు స్వేరో లు జెండా



భీమ్ దీక్షా కార్యక్రమం నిర్వహిస్తారని సీనియర్స్ స్వేరో దుబ్బ నాగేష్ పేర్కొన్నారు. సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మహనీయుల ఆశయ సాధన కృషి చేయాలని పిలుపునిచ్చారు.. కార్యక్రమంలో జీరో నాయకుడు బాల జంగయ్య, హనుమకొండ వెంకటయ్య, ముక్తాల బాలయ్య, దార పాండు, పవన్,, రాకేష్, శ్రీశైలం, తేజ నవీన్ బాణావత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకాపర్తిలో ఘనంగా 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'

**పారిశుధ్య కార్మికులకు హెల్త్ చెకప్ మరియు ఘన సన్మానం**

**నమూనా గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం: సర్పంచ్ కాటం వెంకటేశం**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఆదివారం పెద్దకాపర్తి గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల సంక్షేమం మరియు గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు.

**ముఖ్య విశేషాలు:** కార్మికులే గ్రామ ప్రగతికి వెన్నెముక గ్రామం శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండటంలో పారిశుధ్య కార్మికుల శ్రమ వెలకట్టలేనిదని సర్పంచ్ కొనియాడారు. మేము కోరుకున్న ఆదర్శ గ్రామ పంచాయతీ దిశగా అడుగులు వేయడంలో కార్మికులది కీలక పాత్ర అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు హెల్త్ చెకప్ నిర్వహించి, వారిని ఘనంగా సన్మానించారు. వారికి నిత్యావసర వస్తువులైన సబ్బులు, కొబ్బరి నూనె, షాంపూలను పంపిణీ చేశారు.

**మన ఊరు మన పరిశుభ్రత:** గ్రామంలోని ప్రతి ఇల్లు, ప్రతి వీధి అద్దంలా మెరవాలని సర్పంచ్ ఆకాంక్షించారు. పరిశుభ్రత అనేది కేవలం కార్మికుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి గ్రామస్థుడి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని



ఆయన పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు.

**పాల్గొన్న ముఖ్యులు:** ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు: ఓర్సు సైదులు (ఉపసర్పంచ్) అర్వుల యాదయ్య, నీలకంఠం విజయ (వార్డు సభ్యులు) నీలకంఠం లింగస్వామి (కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు) మర్రి గోపాల్ రెడ్డి, సాగర్ల నాగరాజు, అనగంటి నరేష్, ఆశా వర్కర్లు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శిల్పారామంలో సందర్శకులను ఆకట్టుకుంటున్న గాంధీ శిల్ప బజార్ హస్తకళ ప్రదర్శన

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** శిల్పారామం మాదాపూర్ లో డెవలప్మెంట్ కమీషనర్ హ్యాండీక్రాఫ్ట్స్, మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ వారి సంయుక్త నిర్వహణలో నిర్వహిస్తున్న గాంధీ శిల్ప బజార్ హస్తకళా ఉత్సవం సందర్శకులను ఆకట్టుకుంటుంది. గోండ్ పెయింటింగ్, మంగళగిరి చీరలు, క్రిస్టల్స్ , ముత్యాలు, కార్పెట్స్, లక్క బ్యాంగిల్స్, సవర పెయింటింగ్, జ్యూట్ బ్యాగ్స్, చెన్నపట్నం బొమ్మలు, డ్రై ఫ్లవర్స్ మరి ఎన్నో హస్తకళా ఉత్పత్తులు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నాడు హిందూ సేవ సమితి వెంకట రాధా కృష్ణ ఆధ్వర్యం లో "వందేమాతర మహోత్సవం " సంగీత నృత్య ప్రదర్శనలు జరిగాయి. వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి, మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాల చర్య , తెలంగాన రాష్ట్ర బీజేపీ ప్రెసిడెంట్



మాజీ ఏమ్మెల్సీ రామ చంద్ర రావు మరియు వానిపల్లి శ్రీనివాస రెడ్డి రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రెసిడెంట్ ముఖ్య అతిథులుగా విచ్చేసారు.

## వివాహా మహోత్సవ కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన బత్తుల మల్లేష్  కూతురి వివాహాన్ని కి హాజరై వధూవరులను ఆశీర్వదించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం . వారి వెంట సర్పంచ్లల ఫోరం అధ్యక్షులు కాటశీ వెంకటేశం  చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్ పట్టణ అధ్యక్షులు చిన్న మల్లయ్య కౌన్సిలర్లు వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.


## పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం...



**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మాదాపూర్ సర్కిల్ 50 పరిధిలోని ఇజ్జత్ నగర్ బలహీన వర్గాల కాలనీలో పారిశుధ్య సిబ్బంది ముమ్మర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛ ఆటోలకు చెత్తను అప్పగించని గృహాలను గుర్తించి, వ్యర్థాలను రోడ్లపై లేదా బహిరంగ ప్రదేశాల్లో వేయవద్దని నివాసితులకు స్పష్టం చేశారు. మెరుగైన వ్యర్థాల నిర్వహణ, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ తమ ఇంటి చెత్తను స్వచ్ఛ ఆటోలకే ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా గుర్తించిన ఇళ్లను వెంటనే స్వచ్ఛ ఆటో సేవల పరిధిలోకి తీసుకొచ్చారు. వార్డు ఇన్‌ఛార్జ్ శ్రీనివాసరెడ్డి, ఆర్‌పీ, ఎస్ఎఫ్ఏ, కాలనీ వాసి రామచందర్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల్లో అవగాహన కల్పించారు.

## ఘన నివాళులర్పించిన మాదాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్....

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** మాదాపూర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు  రాఘవరెడ్డి సతీమణి  మొదటి వర్ధంతి సందర్భంగా,వారి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఉమ్మడి మాదాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్  పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, రాఘవ రెడ్డి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ  సీనియర్ నాయకులు రాహుల్, లక్ష్మణ్, మరియు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం చేసిన సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 15:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం&గ్రామం ఆదివారం రోజు గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ గ్రామ పంచాయతీ సిబ్బంది చేసిన సేవలను అభినందిస్తూ వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్  మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని అన్నారు. గ్రామంలో పారిశుధ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో వారు ఎంతో కష్టపడుతున్నారని కొనియాడారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికను విజయవంతం చేయడానికి పంచాయతీ సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయడం అభినందనీయం అని తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి కోసం ఇలాగే కృషి చేయాలని సూచించారు. పంచాయతీ సిబ్బంది చేస్తున్న సేవలను గుర్తించి సన్మానం చేయడం వారికి మరింత ఉత్సాహాన్ని కలిగిస్తుందని తెలిపారు. అలాగే పంచాయతీ కార్యదర్శి ఆంబోజు శేఖర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ మరియు పంచాయతీ సభ్యులు అందరూ సహకరిస్తూ ముందుకు రావడం



ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలందరికీ చేరవేయడానికి పంచాయతీ సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు పాల్గొని గ్రామ పంచాయతీ సిబ్బందిని అభినందించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో గ్రామ పంచాయతీ సిబ్బందికి శాలువాలు కప్పి సన్మానించి, వారి సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమం గ్రామంలో మంచి స్ఫూర్తిని కలిగించి, గ్రామాభివృద్ధి పట్ల అందరిలో మరింత ఉత్సాహాన్ని పెంచింది. గ్రామాభివృద్ధి కోసం ప్రజలు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది కలిసి పనిచేస్తే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.

## రంజాన్ సందర్బంగా తోఫా పంపిని





**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 15:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెంలో ఆదివారం రోజున ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు ఐలయ్య మరియు బీర్ల ఫౌండేషన్ చెర్మన్ బీర్ల అనిత సహకంతో రంజాన్ సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులకు(తోఫా)నిత్యావసర సరుకులను పంపిని చేయడం జరిింది. ఈ సందర్భంగా ఆలేరు పట్టణ అధ్యక్షులు ఏంఎ ఎజాజ్, సాయిగూడెం గ్రామ సర్పంచ్ గ్యార కవిత సంపత్ ఉప సర్పంచ్ భయ్య జ్ఞానేందర్ వార్డు సభ్యులు బొడ్డు మల్లేష్,గజ్జల శేఖర్,ఉదరి రామకృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందేపాక ఎల్లయ్య గంగాధారి సత్తయ్య, బొడ్డు సత్తయ్య చింతకాయ ఆంజనేయులు, నల్లమాసా కృష్ణ, భీమగాని ప్రభు గంగాధారి ఉపేందర్, గడిపే యాదగిరి, గంగాధరి పరమేష్ భీమగాని సాయిరాం, ముందేపాక వరప్రసాద్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,ముస్లిం సోదరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి  ఆర్థిక సహాయం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 15:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో ప్రమాదంలో మరణించిన బొట్ల యాకుబ్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాలపు సురేందర్ రెడ్డి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం చేశారు వారి కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంటిస్టేంట్ సర్పంచ్ దూసరి రాఘువేంద్, గ్రామ శాఖ అధ్యక్షులు బండి శ్రీనివాసులు, వార్డు సభ్యులు,పార్టీ సినియర్ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## నేడే మహా రక్తదాన శిబిరం

- ఆత్మకూరు(ఎం)యూత్ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరం
- భారీఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్న యూత్




**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) మార్చి 15:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం సోమవారం (తేదీ: 16.03.2026) రోజు ఉదయం9-00గంటలకు ఆత్మకూరు(ఎం)పోలీస్ స్టేషన్లో ఉదయం 9 గంటలకు మెగా రక్తదాన శిబిరం ప్రారంభించడం జరుగుతుంది 18 సంవత్సరాలు దాటి 50 కిలోల బరువు ఉన్న ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చుననీ,రక్తదానం చేసిన వారికి ఐడి కార్డు ఇవ్వడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయావలసిందని ఆత్మకూరు (ఎం) యూత్ సభ్యులు కోరుతున్నారు.

## వివిధ వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న బూడిద బిక్షమయ్య గౌడ్ మాజీ ఎమ్మెల్యే







**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 15:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెపాడు గ్రామం ఆదివారం రోజున మాజీ సర్పంచ్ కూతురు వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఆత్మకూరు (ఎం)బిఆర్ఎస్ కార్యకర్త వివాహ కార్యక్రమంలో మరియు గుండాల మండలం వెల్మజాల గ్రామ మాజీ సర్పంచ్ సంగీ బాలకృష్ణ తమ్ముడు బాలరాజు కుమారుని వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ఆశీర్వదించారు.



# 7వ వార్డును ఆదర్శ అవార్డుగా తీర్చిదిద్దుతా

- ఏడవ వార్డు మున్సిపల్ కార్యాలయం ప్రారంభం
- ఏడవ వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి

**చౌటుప్పల్,మార్చి 15, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపాలిటి లోని ఏడవ వార్డును అన్ని విధాలుగా ఆశయంతో ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని ఏడో వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఆదివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ 7వ వార్డు నూతన కార్యాలయంను ఆదివారం ఏడవ వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజులశ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏడవ వార్డు మున్సిపల్ కార్యాలయంను ప్రజలకు అందుబాటులో నెలకొల్పడం జరిగిందని తెలిపారు.అలాగే 7వ వార్డులోని వృద్ధులు వృద్ధప్య పెన్షన్ తీసుకోనటానికి,కాలనీ ప్రజలు తమ సమస్యలను తెలియజేయడానికి ఈ కార్యాలయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. కార్యాలయంలో అనునిత్యం ప్రజలకు ఎల్లప్పుడూ తాను అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు,కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు బీమా బాండు అందజేత

- ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో పంచాయతీ సిబ్బందికి సన్మానం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 15:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయిగూడెం గ్రామం ఆదివారం రోజు గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సంక్షేమం కోసం పుల్లాయిగూడెం గ్రామ సర్పంచ్ నర్రముల రామలింగయ్య బీమా బాండ్లను అందజేశారు.ప్రమాదాలు లేదా అనుకోని పరిస్థితుల్లో కార్మికులకు ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ఈ బీమా బాండ్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు.అదే విధంగా ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి,పారిశుద్ధ్య నిర్వహణలో విశేష సేవలు అందిస్తున్న సిబ్బందికి శాలువాలు కప్పి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో ఘనంగా మహిళాదినోత్సవ వేడుకలు..

- ఉచితఅంబులెన్స్ సేవలను ప్రారంభించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్..

**మియాపూర్ క్రైమ్ మిర్రర్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మియాపూర్ డివిజన్ పరిధిలో అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు, పురుషోత్తం ఆధ్వర్యంలో మహిళల కోసం విశేష కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గత 15 రోజులుగా మియాపూర్ పరిధిలోని వివిధ కాలనీలలో మహిళల కోసం వినోదాత్మక గేమ్స్ , ప్రతిభా పోటీలు నిర్వహించి మహిళలలోని ప్రతిభను వెలికితీయడానికి ప్రత్యేక ప్రయత్నం చేశారు. ఈ పోటీలలో విజేతలకు మొత్తం 24 మొదటి బహుమతులు (ప్రతి ఒక్కరికీ రూ.5,000 విలువైన బహుమతి) మరియు 24 రెండవ బహుమతులు (ప్రతి ఒక్కరికీ రూ.3,000 విలువైన బహుమతి) అందజేశారు. అదనంగా పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహకంగా చీరలను పార్టిసిపేషన్ బహుమతులుగా 800 వందలు మందికి అందజేసారు. మహిళ మహారాణి మహిళ సంకల్పిస్తే ఏదైనా సాధ్యం అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం మియాపూర్‌లోని ప్రగతి ఎంక్లేవ్ కమ్యూనిటీ హాల్ లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యంత వైభవంగా జరిగింది. కార్యక్రమంలో బహుమతి ప్రదానోత్సవం మరియు విందు కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఇదే సందర్భంగా మియాపూర్ ప్రాంత ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఉచిత అంబులెన్స్ సేవలను ప్రారంభించారు. ఈ సేవను హైడ్రా కమిషనర్ రంగనాథ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైడ్రా కమిషనర్ రంగనాథ్, ప్రిన్సిపల్ కమిషనర్ ఇన్కమ్ ట్యాక్స్ కె మధుసూదన్,అర్జున అవార్డు గ్రహీత జీవంజీ దీప్తి, డాక్టర్ జె బి రావు మియాపూర్ లా అండ్ ఆర్డర్ ఎస్.ఐ వెంకటేష్, కిమ్స్ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ కావ్య



ప్రియ,మియాపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రిన్సిపాల్ వసుంధర, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్ బోయిని మహేష్ యాదవ్, నిమ్మల రామకృష్ణ గౌడ్,మోహన్ ముదిరాజ్,మువ్వ సత్యనారాయణ, పురుషోత్తం యాదవ్, ఓం ప్రకాష్, కృష్ణ పటేల్,డిఎస్ ఆర్ కె ప్రసాద్, బాబ్జి, సుధీర్,వినయ్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్,తదితర ప్రముఖులు ఏ ఆర్ పి టీం సభ్యులు, అట్టేపల్లి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.దాదాపు 1300 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, మహిళలు సమాజ అభివృద్ధికి పునాది, మహిళ సాధికారతే దేశ అభివృద్ధికి మార్గం అని తెలిపారు. ఇంత భారీ స్థాయిలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొంటూ, పాల్గొన్న ప్రతి మహిళకు ధన్యవాదాలు తెలియజేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రామ పంచాయతీ కార్మికులకు భీమా బాండు అందజేత

- ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా పంచాయతీ సిబ్బందికి సన్మానం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 15:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం సర్వేపల్లి గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సంక్షేమం కోసం గ్రామ సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి బీమా బాండ్లను అందజేశారు. ప్రమాదాలు లేదా అనుకోని పరిస్థితుల్లో కార్మికులకు ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ఈ బీమా బాండ్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు.అదే విధంగా ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి పారిశుద్ధ్య నిర్వహణలో విశేష సేవలు అందిస్తున్న సిబ్బందికి శాలువాలు కప్పి అభినందించారు.ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి ఇంజ నరేష్,వార్డ్ సభ్యులు మచ్చ రాజు,కొమ్ము స్వామి,వీబీకే ఏశబోయిన లావణ్య,ఏశబోయిన




సత్యనారాయణ,మచ్చ అండాలు,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ముందుండి ప్రభుత్వానికి సహకరిస్తూ గ్రామాభివృద్ధిలో మా వంతు కృషిచేసి సర్పంచ్ కి, గ్రామానికి మంచి పేరు తీసుకు వస్తామని సర్పంచ్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు.

# మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ నీరుగొండ జగదీశ్ గౌడ్ ఆధ్వర్యం లో ఓల్డ్ మల్కాజిగిరి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో వైశ్య సంఘం మహిళ సభ్యులకు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చీరలు పంపిణీ చేశారు అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైశ్య సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, సెక్రటరీ సురేష్, అన్యూటెక్స్ శ్రీనివాస్,జూలూరి శ్రీనివాస్,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మురుగేష్, చిన్న యాదవ్, సతీష్, ఉపేందర్, బాబూ రావు, పిట్ల




శ్రీనివాస్, నవీన్ మరియు మహిళా సోదరీమణులు ప్రెసిడెంట్ గీత రాణి,సెక్రటరీ ఉమా మహేశ్వరి, శారద,నిర్మల, సుజాత, స్రవంతి, కృష్ణవేణి పాల్గొన్నారు.

# అసెంబ్లీలో నాయి బ్రాహ్మణులకు రాష్ట్ర బడ్జెట్ లో 500 కోట్లు కేటాయించాలి

నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బిక్షం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 15:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆదివారం రోజున నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండలం సమావేశం బొల్లెపల్లి శ్రీహరి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బిక్షం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత ఏడాది కాలంలో మార్చి బడ్జెట్లో అసెంబ్లీలో ప్రవేశపెట్టిన నాయి బ్రాహ్మణులకు సంక్షేమానికి 30 కోట్లు అదేవిధంగా 100 కోట్లు కరెంటు సబ్సిడీ ప్రవేశపెట్టింది ఏ మూలాన సరిపోని బడ్జెట్ అందుకని ఈసారి మార్చి బడ్జెట్లో నాయి బ్రాహ్మలకు వాయిద్య కళాకారులకు నాయి బ్రాహ్మణ మహిళకు వృత్తి దార్ల నాయి బ్రాహ్మణులకు సంక్షేమానికి 500 కోట్లు కేటాయించాలని అన్నారు. కరోనా వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు వృత్తి నడవక నానా ఇబ్బందులు పడి మావృత్తిలోనికి కార్పొరేట్ సెలూన్ రాకుండా అడ్డుకట్ట వేయాలని మాకు జీవో ఇవ్వాలని మా సంక్షేమానికి మా అభివృద్ధికి రుణాలు ఇవ్వాలని పెండింగ్లో ఉన్న విద్యుత్తు బకాయిలను వెంటనే చెల్లించాలి. భారీగా నష్టపోతున్న నాయి బ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలి.ఇల్లు లేని పేదలకు ఇల్లు కట్టించి డబల్ బెడ్ రూమ్స్ ఇవ్వాలి.ప్రభుత్వం మాకు ఇంకా 500 కోట్లు కేటాయించాలి.వృత్తి శిక్షణ ఇవ్వాలి. మహిళలకు బ్యూటీ పార్లర్ల శిక్షణ ఇవ్వాలి. లక్ష రూపాయలు బీసీ బందు వృత్తిదారులు అందరికీ ఇవ్వాలి. 50 సంవత్సరాలు నిండిన



వృత్తిదారులకు పింఛన్ ఇవ్వాలి. ప్రభుత్వ హాస్టల్స్,హాస్పిటల్స్, పోలీస్ శాఖలో ఉద్యోగాలు భర్తీ చేయాలి.దేవస్థాన కళ్యాణ కట్టలో పనిచేస్తున్న క్షవరకులకు ప్రభుత్వం పర్మినెంట్ చేయాలి. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ లో బార్బర్ షాప్ నెలకొల్పాలి.గ్రామీణ ప్రాంతంలో పట్టణ ప్రాంతంలో ఉన్న క్షవర వృత్తిదారులకు రక్షణ కల్పించాలి.క్షవర వృత్తి దారులకు ప్రతి ఒక్కరికి ఐడెంటి కార్డు ఇవ్వాలి.ప్రతి హెయిర్ కటింగ్ షాపులలో పనిచేసే వృత్తిదారికి టెస్టులు మెడికల్ టెస్టు ప్రభుత్వం చేయించాలి.ఈ కార్యక్రమంలో బొల్లపెల్లి శ్రీహరి, బండి నరేష్,రాచమల్ల బలరాం, కృష్ణ ,శ్రీహరి ,జే మయకృష్ణ, స్వామి, ఆర్ రవి, వెంకటేష్, అంజయ్య, విజయ్, మచ్చగిరి, సత్తయ్య, మహేష్,ఏపూరి ముగ్గురాములు,తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా పంచాయతీ సిబ్బందికి సన్మానం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 15:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సంక్షేమం కోసం గ్రామ సర్పంచ్ కొనన లక్ష్మమ్మ కిష్టయ్య ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణలో సేవలు అందిస్తున్న సిబ్బందికి శాలువాలు కప్పి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బట్టు మహేష్ ,వార్డ్ సభ్యులు కోసన మమత,కోసన శైలజ, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ముందుండి ప్రభుత్వానికి సహకరిస్తూ గ్రామాభివృద్ధిలో మా వంతు కృషిచేసి గ్రామపంచాయతికి, గ్రామానికి మంచి పేరు తీసుకు వస్తామని గ్రామపంచాయతీ పాలకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# బాల్య స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక భరోసా

**నూతనకల్( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని పెదనేమిల గ్రామానికి చెందిన భాషపంగ కృష్ణ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి ఇల్లు లేక, భార్యాపిల్లలు పడుతున్న ఇబ్బందులు చూసి తనతో పాటు నూతనకల్ జడ్పీహెచ్ఎస్ లో 2005 ఎస్సెస్సీ బ్యాచ్ స్నేహితులు చలించిపోయారు. నూతనకల్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు చందాలు సేకరించి, రూ.53 వేల ఆర్థిక సాయాన్ని మృతుని కుటుంబానికి అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈనాటి కార్యక్రమంలో గోల్కొండ లింగయ్య, జూలూరి లింగాచారి, శివకోటి ఉపేంద్ర చారి, సానబోయిన శంకర్, గొడుగు అశోక్ మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలి

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన తెలంగాణా జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చ్ 15:** యాదాద్రి భువనగిరి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పలు సమస్యలను ఖచ్చితంగా పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు. ఇందిరమ్మ గృహ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని అడిగిన విషయాన్ని కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు . జర్నలిస్టులకు ప్రజా పాలన ప్రభుత్వం మీకు పూర్తిగా అండగా ఉంటుందని అన్నారు .



## రైతులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది

పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి

రైతులకు దుప్పర్ల సేద్యం పరికరాలు కూరగాయల విత్తనాలు పంపిణీ

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** దేశానికి వెన్నెముకగా ఉన్న రైతులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి సూచించారు. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన పట్టు పారిశ్రామిక రైతులకు దుంపల సేద్యం పరికరాలు కూరగాయల విత్తనాలను ఎమ్మెల్యే ద్వారా రైతులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు పరికరాలు విత్తనాలు పంపిణీ చేసి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రధాన ప్రాధాన్యత ఇస్తుందని, రైతులకు విత్తనాలు అందించడం ద్వారా పంట ఉత్పత్తి పెరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు స్థానిక నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సొంత ఇంటి కల సహకారం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** పేదలకు సొంత ఇంటి కల నెరవేరాలంటే ఒక కాంగ్రెస్ ప్రభుత్వంతోనేనని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లటి అశోక్ కుమార్ పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండలంలోని లింగన్నపల్లి గ్రామంలో లాలూ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సొంత ఇంటికల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి, ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లింగన్నపల్లి గ్రామ సర్పంచ్ కిష్టమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, చాకలిపల్లి మాజీ సర్పంచ్ శేఖర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, రామాంజనేయులు కృష్ణారెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ లో వీకెండ్‌స్పెషల్ డ్రంక్ & డ్రైవ్

**262 మందిపై కేసులు...**

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి × రంజన్ రతన్ కుమార్ తెలిపారు. ఈ డ్రైవ్‌లో భాగంగా 262 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. 205 ద్విచక్ర వాహనదారులు, 05 ఆటోలు,50 కార్లు, 02 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే 233 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 19 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 10 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని



సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత 2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం.. (09.03.202614.03.2026) లో మొత్తం 187 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో02 మందికి జరిమానా, జైలు శిక్ష, 23 మందికి జరిమానా, సోషల్ సర్వీస్,162 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# కంటి చూపు జాగ్రత్త: డా. భాగ్య శేఖర్ గౌడ్



**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి:** మొబైల్ ఫోన్లు, కంప్యూటర్ల తెరలను అదేపనిగా రోజులో ఎక్కువ సమయం చూస్తుండటంతో కంటిచూపుపై ప్రభావం పడుతోంది. కంటి సమస్యలతో చాలామంది సతమతమవుతున్నారు. రక్తపోటు, మధుమేహం ఉన్నవారికి నీటికా సులు (గ్లకోమా) ఏర్పడి చూపు మందగిస్తుంది. 40 ఏళ్లకు పైబడిన కంటి జబ్బులున్న వారికి అవగాహన కల్పిస్తారు. వికారాబాద్, ఉమ్మడి మెదక్ జిల్లాల్లో పలువురు గ్లకోమాతో బాధపడుతున్నారు. వాహన డ్రైవర్లు, ప్రభుత్వ ఉద్యోగులకు కంటి పరీక్షలు చేస్తున్నారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి కంటి వైద్య నిపుణుడు భాగ్యశేఖరౌడ్ వివరించారు.

**ఎవరికి, ఎలా వస్తుంది?**

40 ఏళ్లకు పైబడిన వారికి గ్లకోమా కంటి సమస్య వేధిస్తోంది. ప్రధానంగా బీపీ, షుగర్ తోపాటు దీర్ఘకాలిక వ్యాధి గ్రస్థులకు సులభంగా వస్తోంది. తలనొప్పి, వాంతులు కాంతి చుట్టూ ఇంద్రధనుస్సు వల యాలు కనిపిస్తే గ్లకోమా వచ్చినట్లే. క్రమంగా కంటి చూపు మందగిస్తోంది. కళ్లు ఎర్ర బారి నీళ్లొస్తాయి. జన్యుపరంగా వచ్చే వ్యాధి. కంటి నరం దెబ్బతినడం వల్ల సమస్య పెద్ద దవుతుంది. లేజర్ సర్జరీ చేస్తారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు: ఆకుకూరలు, పండ్లు, చేపలు, కోడిగుడ్లు, నట్స్, సమతుల ఆహారం తీసుకోవాలి. వైద్యులు సూచిస్తే అద్దాలు పెట్టుకోవాలి. ఫోన్లు, కంప్యూటర్ల తెరలను చూసే సమయాన్ని తగ్గించుకో వాలి. ధూమపానం, మద్యపానం చేయొద్దు. పడుకునే టపుడు తల కింద కొద్ది ఎత్తులో దిండు పెట్టుకోవాలి.

# కాంగ్రెస్‌కు బిగ్ షాక్‌డ బీఆర్‌ఎస్‌లోకి భారీగా చేరికలు

- హరీష్ రావు సమక్షంలో బీఆర్‌ఎస్ కండువా కప్పించిన నాయకులు
- క్యాసారం గ్రామం నుంచి సుమారు 30 మంది బీఆర్‌ఎస్‌లో చేరిక
- ప్రజల సంక్షేమమే బీఆర్‌ఎస్ లక్ష్యం : హరీష్ రావు
- బీఆర్‌ఎస్ అభివృద్ధి పనులపై విశ్వాసంతో చేరికలు : ఆదర్శ్ రెడ్డి
- హరీష్ రావు నాయకత్వంలో పటాన్‌చెరు అభివృద్ధి : శ్రీకాంత్ గౌడ్
- కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ యువ నాయకులు

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 15:** పటాన్‌చెరు నియోజకవర్గంలోని క్యాసారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు భారీ ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సమక్షంలో వారికి పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ప్రజలకు మరియు కార్యకర్తలకు అండగా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసిన పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై విశ్వాసంతోనే కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని చెప్పారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా నిలుస్తుందని తెలిపారు. మాజీ జెడ్పిటిసి గడిల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ చేసిన సేవలు ప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. హరీష్ రావు నాయకత్వంలో పటాన్‌చెరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని, పార్టీలో చేరిన నాయకులు ప్రజల సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మల్లేశ్ గౌడ్, ధనుంజయ్ గౌడ్, అరవింద్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, కార్తిక్ యాదవ్ తదితరులు తమ అనుచరులతో కలిసి సుమారు 30 మంది సభ్యులతో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ తదితరులు, పార్టీ నాయకులు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే టిఆర్ఎస్

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** పరిగి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పి రామ్ మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమ సొంత ఇంటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవాజ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బొంపల్లి సర్పంచ్



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా దోమ మండలం బొంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ విజయ పవన్ యాదవ్ పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి సమక్షంలో ఆదివారం నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పార్టీ లోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని తెలుసుకొని విశ్వసించి విజయ పవని యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభపరిణామం అని వారు తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం రాజకీయ భేదాలు పక్కన పెట్టి అందరిని కలుపుకొని ముందుకు వెళ్లాలని, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే నాయకులందరూ ప్రజలను ఏకం చేసుకుని కలిసి పని చేయాలని తమ గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దోమ పిఎసిఎస్ మాజీ చైర్మన్ యాదవ్ రెడ్డి,బొంపల్లి మాజీ సర్పంచ్ కోళ్ల.సురేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనాపూర్ శివరామలింగేశ్వర ఆలయ నిర్మాణానికి 1.50 వేలు విరాళం అందించిన ఎన్నారై భార్గవ్ చౌహాన్





**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ఘనపూర్ గ్రామంలో నిర్మిస్తున్న శివరామలింగేశ్వర దేవాలయ నిర్మాణానికి అట్లాంటా యూఎస్ఏ లో ఉంటున్న ఎన్ఆర్ఐ భార్గవ్ చౌహాన్ ఒక్క లక్ష 50 వేల రూపాయలు విరాళం అందించి భక్తిని చాటుకోవడం జరిగింది. ఘనపూర్ గ్రామంలో నిర్మిస్తున్న శివరామలింగేశ్వర దేవాలయానికి పెయింటింగ్ వేయుట గురించి తను విదేశాల్లో ఉన్న కూడా విరాళం పంపించడం వారికున్న దేశభక్తిపై ఆధ్యాత్మిక చింతనపై మమకారాన్ని మరువకుండా శివపార్వతుల ఆలయ కమిటీ చైర్మన్ ఘనాపూర్ వెంకటయ్య గౌడ్ అభినందనలు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చీపిరి రాములు, రామచంద్రయ్య,ల్యాగల బాబు, శ్రీనివాస్ గౌడ్ రామ్మోహన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.